



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 25-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 325 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## క్యాన్సర్ నివారణలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపాలి

- పొగాకు వినియోగం వల్లనే క్యాన్సర్ ముప్పు
- వాతావరణ మార్పుతో పర్యావరణ సమస్య
- క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలి
- భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు

విశాఖపట్నంః క్యాన్సర్ వ్యాధిని అరికట్టడంలో భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలని భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు తరువాయి 2లో..





## జగన్ అనే నేను...చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తాను

### యలమంచిలి బహిరంగ సభలో జగన్

### 2800 మైలు రాయిని దాటిన వైయస్.జగన్



వార్త 2వ పేజీలో..

## చిదంబరాన్ని ప్రశ్నించిన ఈడీ

### ముందస్తు బెయిల్ తిరస్కరణ



న్యూఢిల్లీ : ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత పీ చిదంబరంను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి గతంలో ఆగస్ట్ 7 వరకూ పటియాలా హౌస్‌కోర్టు చిదంబరానికి మధ్యంతర ఊరట ఇవ్వగా, తాజాగా ఆయన ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఆయన ముందస్తు బెయిల్ తరువాయి 2లో..

## అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలి



- ఏపీ కేబినెట్‌లోకి ఎమ్మెల్సీ షరీఫ్
- మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు
- ముఖ్యంగా మైనారిటీలకు స్థానం కల్పిస్తా
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: ఏపీ కేబినెట్‌లోకి మైనారిటీలకు చోటు కల్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 28 తర్వాత కేబినెట్‌లో ఒకరికి స్థానం కల్పించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణకు తరువాయి 2లో..







## ర్యాగింగ్ జోలికి వెళ్లొద్దు

అనంతపురం: ర్యాగింగ్ భూతం బంగారు జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. దీని జోలికి ఎవరూ వెళ్లొద్దు. అన్ని కోణాల్లోనూ ప్రత్యేక నిఘా ఉంది. సోదరభావాన్ని పెంపొందించుకోవాలని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల సభా మందిరంలో 'ర్యాగింగ్ నియంత్రణ-చట్టాలు' అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే తీవ్రమైన చట్టాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు బుద్ధిగా చదువుకోవాలి. జులాయి పనులు చేస్తే సహించేది లేదన్నారు. తిరుపతిలో ఓ ఘటన జరిగితే ప్రొఫెసర్లు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. డీఎస్పీ వెంకట్రావు మాట్లాడుతూ 1977లో ప్రత్యేక చట్టం అమల్లోకి వచ్చింది. ఇది కఠినమైన చట్టం అన్నారు. ఇటీవల ఎస్కేయూలో 20 మంది సీనియర్ విద్యార్థులపై సస్పెన్షన్ వేటు పడిందని గుర్తు చేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ర్యాగింగ్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

మైదుకూరు: పట్టణంలోని భీమేశ్వర, మాధవ్వాజనేయస్వామి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. యాగశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వేదపండితులు మహిళలకు కుంకుమార్చన ప్రత్యేకత గురించి వివరించారు.



ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న ఫోటో జర్నలిస్ట్ సనపల మాధవరావు






విశాఖపట్నం: కేరళ వరద బాధితులకై సేకరించిన 22 టన్నుల వస్త్రాలు, సామాన్లు, ధాన్యాలను తదితరములను తూర్పు కోస్టా రైల్వే అధికారులు అలెప్పీ-ధన్‌బాద్ బోకారో ఎక్స్‌ప్రెస్ మరియు విశాఖపట్నం- కాల్లాం ఎక్స్‌ప్రెస్ ద్వారా తరలించారు. స్థానిక ఎన్‌జిఓలు, తూర్పు కోస్తా రైల్వే అధికార సిబ్బంది ఇతరులు వీటిని సేకరించారు. వీటిని కేరళలోని సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా వరద బాధితులకు అందజేయనున్నారు.

## గ్రామంలో సమస్యల పరిష్కారం కోసమే గ్రామదర్శిని



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ

గొలుగొండ : గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసమే గ్రామదర్శి కార్యక్రమ లక్ష్యమని ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో గుండుపాల గ్రామం లో గ్రామదర్శిని కార్యక్రమం కు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వినియోగిస్తేనే ఒడిఎఫ్ మండలం అయిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. తాగునీటి బోర్లు వద్ద సిమెంట్ ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేయాలని ప్రజలు ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సువర్ణ రాజు, తహశీల్దార్ అంబేద్కర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభా పురస్కారం

## జెడ్‌పి చైర్‌పర్సన్ లాలం భవాని

విశాఖపట్నం: విద్యార్థులకు చక్కని చదువును అందించడంతో పాటు ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిననాడే వారు ఉత్తమ పౌరులు కాగలరని విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ అన్నారు. 27వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా క్రీడలకు ఉత్తమ సేవలందించిందినందుకు గాను విశాఖ జిల్లా పిసాపోలో సంఘ సెక్రటరీ సిహెచ్. నాగేశ్వర రావుకు జ్ఞాపికను అందజేశారు. దానితోపాటు ప్రశంసాపత్రాన్ని కూడా అందజేయడం జరిగింది. క్రీడల అభివృద్ధికి నాగేశ్వరరావు చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టెక్నీషియన్‌గా పని చేస్తూ గిరిజన ఏజెన్సీలో బెస్ట్ ల్యాబ్ టెక్నీషియేన్ అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. పిసాపోలో అసోసియేషన్ తరపున ఎంతోమంది క్రీడాకారులను తయారు చేయడం జరుగుతోందని, జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఈ క్రీడాకారులను పంపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌ను అభినందించిన వారిలో జిల్లా ట్రయథ్లాన్ సంఘం ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, దానయ్య, పిసాపోలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకరాజు మరియు అప్పలరాజు ఉన్నారు.



శుక్రవారం స్థానిక పౌర గ్రంథాలయంలో దాస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 'కేరళ తుఫాను భాదితుల' సహాయార్థం కళంజియం పొదుపు సంఘాల మహిళలు తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి సమాఖ్య నాయకులు శ్రీదేవి, పరదేశి, ధనలక్ష్మి, గనేశమ్మ, దివ్య మరియు దాస్ ఫౌండేషన్ సిబ్బంది శైలజ, రామకుమార్, ధనలక్ష్మి, మురళీకృష్ణ, సుభాషిణి, రజని పాల్గొన్నారు.

## 7 నుంచి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

రావికమతం : అండర్ 16, బాల్ బాట్మింటన్ పోటీలు మండలంలో పి.అర్జాపురం హైస్కూల్‌లో నిర్వహించనున్నామని ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జగదీశ్వరరావు తెలిపారు. సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు సంధ్యాలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అండర్ 16 బాల్, బ్యాట్మింటన్ పోటీలకు జిల్లా నుండి పాల్గనే జట్టును ఎంపికకు పోటీలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ నెల 25, 26 తేదీలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలలు నుండి క్రీడాకారులు పాల్గంటారని ఆయన తెలిపారు.

## పురోణీల క్రమబద్దీకరణకు గడువు పెంపు

రోలుగుంట: గ్రామ పురోణీల క్రమబద్దీకరణకు ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని రోలుగుంట మండల తహశీల్దార్ పెంటకోట అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2014 సంవత్సరానికి ముందు భూముల క్రయవిక్రయాలకు రాసుకున్న పురోణీల క్రమబద్దీకరణకు రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## బ్యాంకు రుణాలతో స్వావలంబన సాధించాలి

బళ్లారి : దీర్ఘకాలిక బ్యాంకు రుణాలను పొంది ఆర్థిక స్వావలంబన సాగించాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. బళ్లారి భారతీయ స్టేట్ బ్యాంక్ ముఖ్య కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన గృహ, విద్యా రుణ మేళా కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణం ఖర్చుతో కూడుకున్నది. విద్యార్థుల ఉన్నత చదువులు భారంగా మారాయి. వాహనాలు తదితర వాటికి బ్యాంకు రుణాలను తక్కువ వడ్డీకి పొంది, ఖాతాదారులు నిర్ణీత సమయంలో తిరిగి చెల్లిస్తే మరో పది మందికి ఉపయోగపడుతుందన్నారు. బ్యాంకు అందజేసే రుణాలు, వడ్డీ శాతాలను వివరించారు. బ్యాంకు వ్యవస్థాపకుడు విజయమోహన్ బ్యాంకు లావాదేవీలు, రుణాలు తదితర వాటి గురించి వివరించారు. బ్యాంకు నుంచి పొందిన రుణాలను నిర్ణీత సమయంలో చెల్లిస్తే తక్షణమే తిరిగి రుణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు శాంతారామ్, అశోక్‌కుమార్, రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

## మాతృభాషలో మేటిగా నిలవాలి

అనంతపురం : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మాతృభాషపై పట్టు సాధిస్తేనే ఇతర భాషల్లో ఆశావహ ఫలితాలు సాధిస్తారని పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకులు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 28న గిడుగు రామమూర్తి పంతులు జయంతిని అమరావతిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అనంతపురంలోని పొట్టిశ్రీరాములు నగరపాలకోన్నత పాఠశాలలో రాష్ట్రీయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఆర్జేడీ మాట్లాడుతూ, మాతృభాషపై విద్యార్థుల్లో ఏమేరకు ప్రతిభ ఉందో అంచనా వేయడానికి పోటీలు ఉపకరిస్తాయని చెప్పారు. ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పు లేదనీ.. పర భాషల వ్యామోహంలో మాతృభాషను విస్మరించకూడదన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దనాచార్యులు, గ్రంథాలయ సంస్థ సంచాలకులు పార్వతి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తులసిరెడ్డి, కవి ఏలూరి ఎంగన్న తదితరులు పాల్గొన్నారు.

### యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

అనంతపురం : నిరుద్యోగులు విలువైన కాలాన్ని వృథా చేయకుండా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలనీ.. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆర్ఎం శివశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత నెలరోజులుగా రూడ్‌సెట్ సంస్థలో నిర్వహించిన చరవాణి మరమ్మతుల శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి.

మొదటి పేజీ తరువాయి

## క్యాన్సర్ నివారణలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపాలి

వెంకయ్య నాయుడు అన్నారు. శాస్త్ర సాంకేతిక అణుశక్తి రంగాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు. భారత దేశం గర్వించే విధంగా హోమీ జహంగీర్ బాబా గొప్ప అణు పరిశోధనలు చేశారని చెప్పారు. భారత్‌లో 22 అణు రియాక్టర్లు, 6,780 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో బాబా ఆటమిక్ పరిశోధనా కేంద్రం, హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా శాస్త్రవేత్తలతో నిర్వహించిన పరస్పర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పరిశోధనా ఫలాలు సామాన్యులు, రైతులకు చేరాలన్నారు. దేశంలోని 58 విశ్వవిద్యాలయాలను సందర్శించానని, 29 స్నాతకోత్సవాలలో పాల్గొన్నానని చెప్పారు. రైతులతో పరస్పరం చర్చించి రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలని సూచించారు. భారత దేశ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలను పరిరక్షించాలని చెప్పారు. ప్రజలు సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీదీ ప్రభుత్వం పనే మనకెందుకులే అనే ధోరణి విడనాడాలని హితవు పలికారు. భారత ప్రధాన మంత్రి స్వచ్ఛ భారత్, బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల భాగస్వామ్యం లేకపోతే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావన్నారు. పరిశోధనలకు, అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల వలన హుద్‌హుద్, సునామి వంటి విపత్తులు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. భారత వైద్య పరిశోధనా సంస్థ ప్రతి రోజు సుమారు 12 నుండి 13 లక్షల కొత్త కాన్సర్ రోగులను గుర్తిస్తున్నారన్నారు. ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణ, గ్రామీణ భారత దేశంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సకాలంలో చికిత్స అందించాలి చెప్పారు. పొగాకు వినియోగం వలన క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 60 శాతం మంది తల, మెడ కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. క్యాన్సర్ నివారణకు స్పష్టమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఆధునిక జీవన శైలిలో మార్పులు రావాలని చెప్పారు. బార్క్ వంటి సంస్థలు తక్కువ వ్యయం, సాంకేతిక పరిజ్ఞానాలు, పరికరాల అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ముందుగా అందరికీ వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు దేశంలో ఆహారపు అలవాట్లులో ఎన్నో మార్పులు చేర్పులు వచ్చాయన్నారు. ఆంధ్రా నాటు కోడి పులుసు, నెల్లూరు చేపల పులుసు, చింత చిగురు కూరలను, ఆంధ్రా పచ్చళ్ళను విస్మరించి, మంచూరియా, జంక్ ఫుడ్‌లకు ఆశక్తి చూపడం వలన వ్యాధులు పెరిగిపోతున్నాయని చెప్పారు.

ముందుగా బాబా ఆటమిక్ పరిశోధనా కేంద్రం, హోలిబాబా క్యాన్సర్ ఆస్పత్రి అధికార్లు తమ సంస్థలలో చేపడతున్న కార్యక్రమాలు, సేవలను పవల్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యుడు కె. హరిబాబు, విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, బార్క్ ప్రాంతీయ సంచాలకులు, డి. వెంకటేశ్వర్లు, హెచ్.బి.సిఆర్‌సి అధికారి డా. రఘునాధరావు, పలువురు శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలి

ముహూర్తం దాదాపు ఖరారైంది. ఇటీవల విజయవాడకు వచ్చిన తెలుగు రాష్ట్రాల గవర్నర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కలుసుకున్న సమయంలో ఈ విషయం సూచాయిగా చెప్పారు. అయితే ఖచ్చితమైన తేదీ, ముహూర్తం తొందరలోనే తెలియజేస్తామని అన్నారు. ఏపీ మంత్రి వర్గంలో మరో ఇద్దరిని తీసుకునే అవకాశం ఉంది. అయితే ఇద్దరిలో ముఖ్యంగా మైనారిటీలకు స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి నిర్ణయించారు. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన మైనారిటీల సమావేశంలో చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. ఈనెల 28న గుంటూరు, బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో రాష్ట్ర వ్యాప్త మైనారిటీ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సు సందర్భంగా సీఎం మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకునే విషయాన్ని ప్రకటించడంతోపాటు, ఏ రోజు మంత్రి వర్గ విస్తరణ చేపడతామనేది కూడా ప్రకటించే అవకాశం ఉంది.

## చిదంబరాన్ని ప్రశ్నించిన ఈడీ

ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే వాస్తవాలు వెలుగుచూడటం సాధ్యం కాదని ఈడీ స్పష్టం చేసింది. మరోవైపు ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం ఆయన కుమారుడు కార్తీ సహా 18 మంది నిందితులపై జులై 19న సీబీఐ ఢిల్లీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పీ చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరంల ముందస్తు బెయిల్ అప్పీల్‌ను పటియాలా హౌస్ కోర్టు విచారిస్తోంది.

2006లో చిదంబరం ఆర్థికమంత్రిగా ఉన్న సమయంలో మాక్సిస్ అనుబంధ సంస్థ గ్లోబల్ కమ్యూనికేషన్స్ సర్వీసెస్ కంపెనీకి 800 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,680 కోట్ల) మేర విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎఫ్ఐపీబీ) అనుమతులు జారీచేశారు. కానీ నిబంధనల మేరకు విదేశీ పెట్టుబడులు రూ.600 కోట్లు దాటితే కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ మాత్రమే అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చిదంబరం నిబంధనలు ఉల్లంఘించి అనుమతుల్ని ఎలా జారీ చేయగలిగారన్న విషయమై దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి.

# జగన్ అనే నేను...చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తాను

## యలమంచిలి బహిరంగ సభలో జగన్

## 2800 మైలు రాయిని దాటిన వైయస్.జగన్



యలమంచిలి రూరల్: జగన్ అనే నేను అధికారంలోకి రాగానే చక్కెర ఫ్యాక్టరీలు తెరిపిస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైయస్.జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చారు. 244వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన యలమంచిలి బహిరంగ సభలో ప్రసంగించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వర్షంలోనే ఆయన బహిరంగ సభలో నిర్వహించారు. యలమంచిలిలో నడుచుకుంటూ వస్తున్నప్పుదడు డు ఇక్కడి ప్రజలు చక్కెర కర్మాగారాలు, నేవల్ సంబంధించిన సమస్యలున్నాయని చెప్పారన్నారు. చక్కెర కర్మాగారాల కోసం ఆశపెట్టుకున్న ప్రతి ఒక్కరికి చెబుతున్నా.. మీ ఆశీస్సులు, ఆ దేవుడి దీవెనలతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. చక్కెర కర్మాగారాలు తెరిపిస్తానని హామీ ఇచ్చారు. నష్టాల్లో ఉన్న ప్రతి ఫ్యాక్టరీని ఆదుకుంటామన్నారు. మూతబడిన ప్రతి ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబుకు నాలుగున్నరేళ్లు కేంద్రంతో సంసారం చేసినప్పుడు నేవల్ సమస్యలు గుర్తుకురాలేదని ప్రశ్నించారు. ఇవాళ ప్రతి ఒక్కరికి మాట ఇస్తున్నాను. నేవల్ సమస్యతో నష్టపోయిన ప్రతి మత్స్యకారుడికి కేంద్రంతో సంబంధం లేకుండా దగ్గరుండి పనులు చేయిస్తానని చెప్పారు. దివంగత నేత వైయస్సార్ కృషి వల్ల బ్రాండెక్స్ కంపెనీలో తమకు ఉద్యోగాలు వచ్చాయని అందులో పనిచేసే అక్కచెల్లెమ్మలు చెబుతుంటే సంతోషం కలిగిందన్నారు.

అధికారంలోకి వస్తే బ్రాండెక్స్ కంపెనీతో మాట్లాడి వేతనాలు పెంచాలని సూచిస్తామన్నారు. కాగా జగన్ చేపట్టిన పాదయాత్ర యలమంచిలికి చేరే సరికి 2800 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కన్నబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కత్తెర పురుగుకు కత్తెర

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల రైతులకు భరోసా ఏర్పడ్డది. ఈ దశలో కత్తెర పురుగు వంటివి సోకి విధ్వంసం సృష్టిస్తే, వ్యవసాయరంగ అభివృద్ధికి తీసుకున్న చర్యలు ఫలితాలను ఇవ్వవు. రైతుల సమస్యల పట్ల ఎప్పుడూ అత్యంత శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం కత్తెర పురుగును అరికట్టే విషయంలో కూడా అత్యంత జాగరూకతను ప్రదర్శిస్తున్నది. తెలంగాణలో కత్తెర పురుగును అరికట్టడం వల్ల మన రాష్ట్రానికే కాదు, ప్రపంచానికే ఎంతో మేలు చేసిన వారమవుతాము. అనేక దేశాలను గడగడలాడించిన కత్తెర పురుగు మన రాష్ట్రంలో ప్రవేశించిందని తెలువగానే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం. ఈ పురుగు రాష్ట్రంలోని దాదాపు ఇరువై జిల్లాల్లో మక్కజొన్న పంటకు వ్యాపించినట్టు తెలుస్తున్నది. దీంతో శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి ఈ పురుగు సోకినట్టు గుర్తించడంతోపాటు, రైతులకు ఈ పురుగు నిర్మూలనకు సూచనలు అందిస్తున్నారు. ఈ పురుగు అత్యంత విధ్వంసకరమైంది అయినప్పటికీ, ఆందోళన చెందవద్దని, దీన్ని అరికట్టడం సాధ్యమని వ్యవసాయవేత్తలు భరోసా ఇస్తున్నారు. ఈ పురుగు మన దేశంలో వ్యాపించడమే కొత్త. అంతేకానీ ప్రపంచమంతటికీ కొత్త కాదు. ఈ పురుగును నిర్మూలించే మందులు అందుబాటులో ఉన్నాయని కూడా అధికారులు స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా ఈ పురుగు విషయమై అప్రమత్తత కనిపిస్తున్నది. కర్ణాటకలో ఈ పురుగు విధ్వంసం సృష్టించిన నేపథ్యంలో కేంద్రం స్పందిం చి వివిధ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వ్యవసాయ క్షేత్రాలను జాగ్రత్తగా గమనిస్తూ, నివేదిక పంపించాలని కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది. ప్రపంచస్థాయి ఆహార వ్యవసాయ సంస్థ కూడా భారత్‌కు తోడ్పడుతామని ముందుకువచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దేక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించింది. వీరు ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు ఇస్తున్నారు. కత్తెర పురుగు వంటి ప్రమాదకర పురుగు వ్యాపించినప్పుడు వ్యవసాయాధికారుల ప్రాధాన్యం మరింత స్పష్టం గా కనబడుతున్నది. తెలంగాణలో కానీ, ప్రపంచవ్యాప్తంగా కానీ కత్తెర పురుగును వెంటనే అరికట్టాలనే పట్టుదల కనబరచడానికి కారణాలున్నాయి. అతి వేగం గా వృద్ధి చెందడం, విస్తరించడం, భారీ విధ్వం సం చేయడం ఈ క్రిమి లక్షణం. ఈ పురుగుకు అతివేగంగా కొన్ని వందల కిలోమీటర్లు ప్రయాణించే లక్షణం ఉన్నది. గాలి వాలుకు ముప్పై గంటల్లో 1600 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. పది రోజుల జీవితకాలంలో రెండు వేల వరకు గుడ్లు పెడుతుంది. ఈ పురుగు ప్రధానంగా మక్కజొన్నను ఆశ్రయించేదే అయినప్పటికీ, ఎనభై రకాల పంటలకు వ్యాపించగలదు. వరి, పత్తి, చెరుకుతోపాటు కూరగాయల కు కూడా వ్యాపించగలదు. ఈ పురుగు వల్ల కొన్ని దేశాలకు ఆర్థికంగా నష్టం కలిగించడంతో పాటు ఉపేక్షిస్తే ఆహార కొరతను కూడా సృష్టించే ప్రమాదం ఉన్నది. ఈ కత్తెర పురుగు మొదట ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికాలలో కనిపించింది. ఆ తర్వాత 2016లో ఆఫ్రికాలోని నైజీరియాలో అడుగుపెట్టిన ఈ విధ్వంసక క్రిమి 22 రెండు కోట్ల ఇరువై లక్షల హెక్టార్లకు వ్యాపించింది. ఆఫ్రికా ఖండంలోని పలుదేశాలను ముంచెత్తి భారీగా విధ్వంసం సృష్టించింది. ఆయా దేశాల మధ్య ఉన్న వ్యాపార సంబంధాలను గమనించిన నిపుణులు ఈ పురుగు మన దేశంతోపాటు ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, ఫిలిపీన్స్, థాయిలాండ్ దేశాలకు వ్యాపించవచ్చునని అంచనా వేశారు. నైరుతి రుతుపవనాల మూలంగా ఆఫ్రికా నుంచి భారత్‌కు చేరి ఉంటుందని ఒక అంచనా. వ్యాపార మార్గాల ద్వారా కూడా వచ్చి ఉంటుంది. మన దేశంలో అడుగు పెట్టిందీ అంటే ఇక దక్షిణాసియా అంతటా విస్తరించే ప్రమాదం ఉంటుందనే ఆందోళన వ్యక్తమైంది. భారత్‌లో వెంటనే దీన్ని అరికట్టకపోతే, ఇటు తూర్పు ఆసియాకు, దక్షిణ చైనాకు, మరోవైపు వాయువ్యాన గల పాకిస్థాన్‌కు వ్యాపించవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కత్తెర పురుగు కర్ణాటకలో కనిపించిన వెంటనే తెలంగాణలో అప్రమత్తం కావలసి వచ్చింది. తెలంగాణలో మక్కజొన్న పంట ఎక్కువ. ఈ పురుగు ప్రధానంగా మక్కనే ఆశ్రయిస్తుంది. పత్తి పంటకు కూడా ఈ పురుగు పట్టే అవకాశాలు ఎక్కువ. తెలంగాణ రైతులు దశాబ్దాలుగా పరాయి పాలన మూలంగా ఎంతో క్షోభను అనుభవించారు.



సోదరసోదరీ భావానికి ప్రతీక అయిన రాఖీని విశాఖ పర్యటనలో ఉన్న భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యానాడుకు రాఖీ కడుతున్న ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సభ్యులు. చిత్రంలో గీతం చైర్మన్, ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి, ప్రొ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## హైకోర్టు తీర్పును తప్పుబట్టిన సుప్రీంకోర్టు



దిల్లీ: తెలుగురాష్ట్రాల్లో వైద్య విద్య సీట్ల భర్తీకి సంబంధించి జీవో 550 ప్రకారం యథావిధిగా కౌన్సెలింగ్ నిర్వహించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. జీవో 550లోని క్లాజ్ 2 ను ఉమ్మడి హైకోర్టు రద్దు చేయడాన్ని తప్పుబట్టిన జస్టిస్ అరుణ్ మిశ్రా ధర్మాసనం.. ఇప్పుడు జరుగుతున్న ప్రవేశాలకు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించింది. రిజర్వేషన్ కోటా మించకుండా.. మెరిట్ రిజర్వేషన్ అభ్యర్థి ఖాళీ చేసిన స్థానాన్ని గతంలో ఏ విధానంతో అభ్య ర్థికి కేటాయించారో అదే విధంగా జరగాలని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పులో క్లాజ్ 2 ప్రకారం రిజర్వేషన్ కోటా పెరుగుతుందనడం తప్పని.. దాన్ని పక్కన పెట్టి యథావిధిగా ప్రవేశాలు కొనసాగించాలని జస్టిస్ అరుణ్ మిశ్రా ధర్మాసనం తీర్పులో పేర్కొంది. జీవో 550 మాన్యువల్ గా జరిగే ప్రవేశాలకు సరైనదని... ఇప్పుడున్న ఆన్ లైన్ విధానికి అనుగుణంగా జీవోకు సవరణలు చేసుకోవచ్చని ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, ఎన్టీఆర్, కాళోజీ విశ్వవిద్యాలయాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## కేరళకు సాయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు : యూఏఈ



దిల్లీ: జల విలయంతో అతలాకుతలమైన కేరళకు సాయంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రూ.700కోట్లు ఇస్తానని అనడం, అందుకు కేంద్రం నో చెప్పడంపై దుమారం రేగిన సంగతి తెలిసింది. కాగా ఇప్పుడు ఈ విషయం మరో మలుపు తిరిగింది. సహాయ నిధి అంశంపై తాజాగా యూఏఈ రాయబారి స్పందించారు. కేరళకు ఇచ్చే సహాయ నిధి ఎంత అనే దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని భారత్‌లో యూఏఈ రాయబారి అహ్మెద్ అల్‌బనా వెల్లడించారు. సహాయ నిధి అవసరంలో ఉన్న వారికి అందేలా చర్యలు తీసుకునేందుకు కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 'కేరళకు సహాయం నిమిత్తం మేము జాతీయ కమిటీని నియమించాం. అవసరంలో ఉన్న వారికి సహాయం అందేలా ఆ కమిటీ భారత విదేశాంగ శాఖ, దౌత్య అధి కారులతో కలిసి పనిచేస్తుంది' అని అహ్మెద్ తెలిపారు. అయితే యూఏఈ ఇవ్వాలనుకుంటున్న మొత్తం ఎంత అనే దానిపై అధికారిక ప్రకటన లేదని ఆయన వెల్లడిం చారు. కేరళకు సాయం చేస్తామని యూఏఈ గతవారం ప్రకటించింది. యూఏఈ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తోమ్ ఆగస్టు 18న తమ దేశం కేరళకు సహాయం చేసేందుకు కమిటీని ఏర్పరుస్తోందని ట్వీట్ చేశారు. కాగా యూఏఈ 100మిలియన్ డాలర్లు(దాదాపు రూ.700కోట్లు) సహాయం చేస్తామని తెలిపిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెల్లడించారు. అయితే విదేశీ సాయం తీసుకోబోమని కేంద్రం వెల్లడించింది. దేశీయ ప్రయత్నాల ద్వారానే రాష్ట్రాన్ని పునరుద్ధరించాలని చెప్పడంతో వివాదంగా మారింది. విదేశీ సాయం తీసుకోవాలని, అందుకు ఉన్న అడ్డంకులను తొలగిం చాలని విజయన్ కేంద్రాన్ని కోరారు. అయితే ఇప్పుడు యూఏఈ రాయబారి స్పందన వేరే విధంగా ఉండడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. మరి విజయన్ రూ.700 కోట్లు సహాయం గురించి ఎలా చెప్పారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



## ఆస్ట్రేలియా నూతన ప్రధానిగా స్కాట్ మారిసన్

సిడ్నీ: ఆస్ట్రేలియా నూతన ప్రధానిగా స్కాట్ మారిసన్ బాధ్యతలు చేపట్టనున్నారు. లిబరల్ పార్టీకి చెందిన మారిసన్.. పార్టీ నాయకుడి కోసం నిర్వహించిన ఓటింగ్‌లో 45-40 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆస్ట్రేలియాలో గత 11ఏళ్లలో ప్రధాని మారడం ఇది ఆరోసారి. స్కాట్ మారిసన్ ఎన్నికలో విజయం సాధించారని లిబరల్ పార్టీ విప్ నోలా మారినో వెల్లడించారు. మాజీ హెూం మంత్రి, మాజీ పోలీసు అధికారి అయిన పీటర్ డట్టన్‌పై 45-40 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ప్రధాని బాధ్యతలు నిర్వర్తించిన మాలకోమ్ టర్న్‌బుల్ స్థానంలోకి మారిసన్ వెళ్తున్నారు.

## కవి సమయం

### కర్మ ప్రారబ్ధం

ఆరతార మూర్తులకు సైతం
కర్మ ప్రారబ్ధం తప్పదు
సంచిత, పురాకృత కర్మల
ఫలితం తప్పించుకొనుట అసాధ్యం
సుఖదుఃఖముల యందు సమదృష్టి
సర్వజీవ, సర్వమానవ సమానత్వ భావన
శృతి మించిన రాగద్వేషాదులు త్యజించుట
మన జీవన ప్రథమ కర్తవ్యం
సాదభావన, కర్మఫలములు త్యజించుట
తామరాకు పై నీటిబొట్టు జీవనం
ఈశ్వరార్పణ బుద్ధితో కర్మాచరణ
జనుల సేవతో జీవితాన్ని గడపడమే
జనార్ధనుని సేవ అన్నది ఆర్యక్తి

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : శ్రావణ ; చతుర్ధశి మ.2.18; శ్రవణం ఉ.10.12; మ.వ.2.37ల 4.23.

శనివారం 25-08-2018

**a మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**b వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం.

**c మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**d కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**e సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**f కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్ధతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**g తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**h వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగు తాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**i ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్ధుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**j మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**k కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవుతాయి.

**L మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# కొబ్బరితో కోటి లాభాలు

## సంకీర్తన

మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పని సరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరి కాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబై%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కనే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతోంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్ల తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ



కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## జగన్‌ను కలిసిన బుల్లిబాబు



అనకాపల్లి : ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రజా సంకల్పయాత్ర చేస్తున్న వైఎస్సార్‌సిపి అధినేత జగన్మోహన్‌రెడ్డిని విశాఖ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు యలమంచిలి నియోజక వర్గంలోపాదయాత్ర చేస్తున్న జగన్‌ను కలిసి జగన్‌తో పాదయాత్రలో పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



భీమునిపట్నం : స్థానిక క్రిష్ణాకాలనీ లో వున్న శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రావణ మాసం 2వ శుక్రవారం ,వరలక్ష్మి వ్రతము సందర్భంగా శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, పద్మావతి అమ్మ వారికి భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. పూజ అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేసారు, ఈ కార్యక్రమంలో గాడు అప్పలనాయుడు, గొరపల్లి సన్యాసిరావు, కూన రామకృష్ణ, కంటుభుక్త.ముత్యాలరావు, ఆది మూలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీలోకి చేరిన

## వైసీపీ కార్యకర్తలు



అనకాపల్లి : పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారామ్ ఆధ్వర్యంలో శుక్రవారం కశింకోట మండలం ఉగ్గిన పాలెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కరణం రమణ ఆయనతో మరో50 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు.

## ఘనంగా వరలక్ష్మివ్రతం

నాతవరం : మండలంలో పలు గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా వరలక్ష్మివ్రతాన్ని జరుపుకున్నారు. మహిళల ప్రత్యేక పండుగ అయిన ఈ పండుగ నాడు మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో పండుగ జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండలంలోని పలు అమ్మవార్ల ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి.

## ఈనెల 27న కొయ్యూరు మండల సమావేశం

కొయ్యూరు : కొయ్యూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే అన్ని శాఖల అధికారులకు సమావేశంపై సమాచారం ఇచ్చామన్నారు. పూర్తి వివరాలతో అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

**File No. REV-ULCOSLM /23/2018-SA2(ULC2)-VSKPCO**

ఎస్.ఎల్.నెం.108/2017/ సీ.స. — జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం, విశాఖపట్నం
తేదీ: 28/07/2018

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ P.S. కుమార్ రాజు (తండ్రి:సత్యనారాయణరాజు) ఈ క్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (చ. మీటర్లు) |
|---|---|---|
| మాధవదార | 6/1A2 | 536 |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం

## మతిస్థిమితం లేని వ్యక్తికి వుయ్ కేర్ యు సంస్థ ఆసరా

భీమునిపట్నం : తగరపువలస లో ఎప్పటినుంచో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తి ని గుర్తించి వుయ్ కేర్ యు సంస్థ సభ్యులు ఆసరా ఇచ్చారు. వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనాధలకు ఆకలి తీర్చడమే కాదు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో పాటు మతిస్థిమితం లేని వ్యక్తులకు ఆసరా ఇవ్వడం లో కూడా మాకు ఆనందంగా ఉంటుందని అన్నారు. ఈవిషయంలో వుయ్ కేర్ యు కుటుంబ సభ్యులు రాణా మతిస్థిమితం లేని వ్యక్తి కి ఆహార పదార్థాలు ఇస్తూ అతనికి స్నానం చేయిస్తామని చెప్పి తీసుకుని వచ్చామని . కాగా మతిస్థిమితం లేని వ్యక్తి కి హోమ్ లో ఉంటావా అని సైగతో అడగ్గా ఉండనని సమాధానం ఇచ్చారని, ఏది ఏమైనా ఆయనకు సహాయం చేసినందుకు సంతోషంగా ఉందని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

## నేడు విశాఖపట్నంలో గోప్యత సమాచార హక్కుపై రాష్ట్ర స్థాయి శిక్షణ

### కేంద్ర సమాచార కమిషనర్ 'మాడభూషి శ్రీధర్ ఆచార్యులు' రాక



విశాఖపట్నం : వ్యక్తిగత సమాచారం, గోప్యత-సమాచార హక్కు, న్యాయస్థానాల తీర్పులు, సమాచార కమిషన్ల తీర్పులు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సమాచార హక్కు చట్టం అమలు తీరుతెన్నులు, విజయాలు, దరఖాస్తుదారుల ఇబ్బందులు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్టీఐ చట్టం సెక్షన్ 8, 11, ఆర్టీఐ క్రియాశీల కార్యకర్తల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై శనివారం ఉదయం 10 గంటల నుంచి విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయిలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సమావేశం హాలులో జరగనున్న శిక్షణ కార్యక్రమం పబ్లిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఫోరమ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాండ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ముఖ్యఅతిధిగా కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు (న్యూ ఢిల్లీ) హాజరవుతారు. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొల్పడానికి దోహదపడు విధంగా అనేక తీర్పులు ఇచ్చి దేశంలో సంచలనాత్మక కమిషనర్‌గా ఆయన పేరొందారు. అదే విధంగా గత నెలలో కేంద్ర ప్రభుత్వం ఆర్టీఐ చట్టానికి సవరణలు తలపెట్టడాన్ని కూడా శ్రీధర్ ఆచార్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపధ్యంలో ఆయన రాక ప్రాధాన్యత సంతరించుకుంది. శిక్షణా కార్యక్రమానికి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సమాచార హక్కు క్రియాశీల కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులంతా హాజరుకావచ్చున్నారు. శిక్షణకు హాజరు కాదలచిన వారు 92471 66511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

## చంద్రన్న పెళ్ళికానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 21వవార్డు ఎగువపేట లో వివాహం చేసుకుంటున్న అల్లిపిల్లి పుష్ప,కారి రఘుల కు రూ. 35,000 వేలు బాండ్ ను భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా.నూకరాజు, చంద్రన్న పెళ్ళికానుక అందించారు. ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ ఇలాంటి సంక్షేమ పథకాలు టీడీపీ ప్రభుత్వం అమలు చేయడం వలన పేదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, నాయకులు పెంటపిల్లి యోగీశ్వర్రావు, మారోజు సంజీవ్ కుమార్గిడుతూరి శ్రీనివాసరావు, అప్పికొండ. నూకరాజు పెళ్ళి మిత్ర యల్మాజి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాలు తెరవని అంగన్వాడీలపై ఆగ్రహించిన ఐసిడిఎస్ ఆర్‌జేడి రాబర్ట్



కొయ్యూరు : విధులకు హాజరు కాని సూపర్‌వైజర్లకు చార్జీ మెమోలు ఇస్తామని మాతాశిశు సంక్షేమశాఖ ఆర్‌జేడి రాబర్ట్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొయ్యూరు, చింతవానిపాలెం, రాజేంద్రపాలెం, శింగవరం, మంప అంగన్వాడీ కేంద్రాలు మూసివేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా టీచర్లకు ఒక్క రోజు వేతనం నిలిపివేయన్నుట్లు తెలిపారు. ఐసిడిఎస్‌లో పని చేస్తున్న సిబ్బంది ప్రవీణ్‌ఫణి, సూపర్‌వైజర్లు రామలక్ష్మి, ఈశ్వరమ్మ,రాణిలను డ్రైవర్ ఈశ్వరరావులు విధులకు డుమ్మా కొట్టినందుకు చార్జ్ మెమో జారీ చేయాలని ఐసిడిఎస్ పిఒ గౌతమికి ఆదేశించారు. అనంతరం కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సహకారంతో గిరిజనుల కోసం నిధులు వెచ్చిస్తుంటే ఇటువంటి ఉద్యోగులు వల్ల ఫలాలు అందడం లేదు.పిల్లలకు కోడిగుడ్లు, బాలామృతం, పాలు వంటి పౌష్టికాహారం పిల్లల కోసం ఇస్తుంటే అంగన్వాడీలు తీయకుండా బాలబాలికలకు పౌష్టికాహారం ఎలా అందుతుందని అన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో అత్యంత వైభవంగా వరలక్ష్మీవ్రతపూజలు





గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతపూజలను నిర్వహించారు. శుక్రవారం శ్రవాణమాసం రెండోవ శుక్రవారం కావడంతో ఈ వ్రతాన్నిఆచరించి, శ్రీలక్ష్మిఅమ్మవారికి ప్రత్యేక పూజలను మహిళలు చేసారు. ప్రతీ ఇంట పండుగ వాతావరణ నెలకొంది. అమ్మవారికి ఇష్టమైన పిండి వంటలతో నైవేద్యాన్ని సమర్పించారు. అమ్మవారిని అలంకరించి అమ్మవారికి కుంకుమ పూజలు చేసారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ శ్రావణ మాసంలో ఈ పండుగను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ వ్రతం ఆచరించడంవలన మహిళలు సౌభాగ్యంగా, ఇంటిల్లపాది అష్టఐశ్వర్యాలతో తులతూగవచ్చునని భక్తుల నమ్మకమని అన్నారు. మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగలలో ఇదొకటని అన్నారు. ఈ పండగకు అమ్మవారికి బంగారుతో చేసిన ప్రతిమగలకాసుతో అలంకరించడం ప్రత్యేకత అన్నారు.

## సమస్యలను గ్రామదర్శిని దృష్టికి తీసుకురావాలి




6వ వార్డులో పర్యటిస్తున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, అధికారులు

నర్సీపట్నం : సమస్యలను గ్రామదర్శి దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. గురువారం 6వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు.

వార్డులోని ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామదర్శిలో సమస్యలను తెలియజేస్తే త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో అన్ని అవసరాలను తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, వైస్ చైర్మన్ తనయుడు దొరబాబు, 6వ వార్డు కౌన్సిలర్ ఆడారి రమణమ్మ, నాయకులు మళ్ల గణేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా ప్రారంభమైన హ్యాండ్‌బాల్ పోటీలు




అనకాపల్లి : పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి ఎమ్మెల్యే కప్ హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఈ పోటీలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి, 13 జిల్లాలకు చెందిన క్రీడాకారులు పెద్ద ఎత్తున పోటీల్లో పాల్గొన్నారు. మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ హ్యాండ్‌బాల్ పోటీల కమిటీ చైర్మన్ మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, సుందరపు విజయ్‌కుమార్, కొణతాల రత్నకుమారి, హ్యాండ్‌బాల్ అసోషియేషన్ నిర్వాహకులు పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం పడతాయన్నారు.

ప్రతీ ఒక్కరూ చదువుతో పాటు, క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడలకోసం తనవంతు సహకారం ఎల్లవేళల అందిస్తామన్నారు.

గతంలో అనేక రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనకాపల్లి పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వారు సూచించారు.

## శతంపట్టు దుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు



అనకాపల్లి : పట్టణంలోని శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. అమ్మవారని వరలక్ష్మిదేవి అలంకరంలో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొణతాల మురళీ, దాడి కృష్ణ, సూరిశెట్టి సత్యనారాయణ, పొలిమేర శ్రీను, పీలా శ్రీను, కెఎం నాయుడు, గండేపల్లి మురళి, బుద్ద సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### కేరళ తుఫాను బాధితుల సహాయార్థం

## దాస్ ఫౌండేషన్ పొదుపు సంఘాల మహిళలు సహాయం

విశాఖపట్నం : పౌర గ్రంథాలయంలో దాస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేరళ తుఫాను బాధితలకు సహాయార్థం కళంజియం పొదుపు సంఘాల మహిళలు తమ వంతు సహాయాన్ని రూ.4,27,986/-లను జివియంసి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమాఖ్య నాయకులు శ్రీదేవి, పరదేశి, ధనలక్ష్మి, గనేశమ్మ దివ్య, ధాస్ ఫౌండేషన్ సిబ్బంది శైలజ, రామకుమార్, ధనలక్ష్మి, మురళీకృష్ణ, సుభాషిణి, రజని పాల్గొన్నారు.

## ఏపీలో వైకాపా తప్పక ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది



గాజువాక: రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైకాపా విజయం సాధిస్తుందని, తప్పక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వైయస్ జగన్ ముఖ్యమంత్రి అవుతారని వైకాపా రాష్ట్ర ఐటీ ప్రధాన కార్యదర్శి మచ్చా శ్రీనివాసరెడ్డి ఆశాభాన్ని వ్యక్తం చేసారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త వైకాపా బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అధికార పార్టీ దుర్వినియోగాన్ని , అవినీతిని, అక్రమాలను ప్రజలకు తెలిసేవిధంగా కార్యకర్తలు కార్యక్రమాలను చేపట్టాలనీ కోరారు. వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ ఇచ్చిన నవరత్న హామీలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో వైయస్ జగన్‌కు ప్రజలు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. సమస్యలను వినతి పత్రాలద్వారా విన్నవించు కుంటున్నారని, అవి నెరవేరే సమయం ఆసన్నమైందని అన్నారు. ఏపీ అభివృద్ధి వైకాపాతోనేనని, మళ్ళీ రాజన్న పాలన వస్తుందని అప్పుడే రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వుంటారని అన్నారు. అనంతరం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మార్డపూడి పరదేశి, షౌకత్‌ఆలీ, మొల్లిచిన్న పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన గోదావరి

యానాం: వృద్ధగౌతమీ గోదావరిలో వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. శుక్రవారం పెర్రిరోడ్డులోని ప్రవహిస్తున్న వరదనీరు తగ్గుముఖం పట్టడంతో ఆ రోడ్డు మార్గంలోని రాకపోకలు ప్రారంభమయ్యాయి. గోదావరిని అనుకొని ముంపుకు గురైన కాలనీ ప్రజలు పునరావాస కేంద్రాల నుండి ఇళ్ళకు చేరుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. బురదమయంగా ఉండటంతో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. పరిపాలనాధికారి దవులూరి సుభ్రమణ్యేశ్వరరావు కమీషనర్ జి. గౌరీసరోజ, పిడబ్ల్యూడి ఇఇ రాందాసు, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దార్లు జి. సత్యనారాయణ, జైచంద్రన్‌లు ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ముంపుకు గురయైన ఇళ్ళు, వరదబాధితుల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. నీట మునిగిన పంట పొలాల వివరాలు వరదలో దెబ్బతిన్న పడవలు, వలలు వివరాలను అధికారులు సేకరించారు. శనివారం కెల్లా వరద పూర్తిగా తగ్గుముఖం పడుతుందని ఎటువంటి భయాలకు గురికాకుండా ఇళ్ళకు చేరుకోవచ్చని అధికారులు బాధితులకు వివరించారు.

## ప్రజాదర్బార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: విశాఖదక్షిణం 29వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే రోజులు పోయాయని ప్రజల వద్దకే వెళ్ళి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్లు నిర్వహిస్తున్నామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బర్రి కోదండం, దాసన సత్యనారాయణ, సత్యవతి పాల్గొన్నారు.

# గోదావరిలో అక్రమ నిర్మాణాలు ఆపరా ?

యానాం : గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు అధికారులు నిలుపుదల చేయరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గోదావరి వెంబడ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ప్రభుత్వం నిబంధన ఉన్నప్పటికీ అ ధిశగా రెవెన్యూ, మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడంలేదని ప్రశ్నించారు. గోదావరి ఎటిగట్టు నుండి లోపల వందలాది ఇల్లు నిర్మాణపనులు జోరుగా సాగుతున్నా రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అనుమతులు తీసుకోవలసి వుంది అలాగే అభివృద్ధికి మున్సిపాలిటీకి నిధులు కట్టి అనుమతులు తీసుకోవాలి. ఈ దిశగా ఎవ్వరూ అనుమతులు తీసుకోకుండా కట్టడంవలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతాదో ప్రాణ నష్టం జరుగుతాదోనని వరద సమయాలలో నివాసం ఉంటున్న వారి ఆందోళనకు గురవుతున్నారన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం యానాంలోని ఇటువంటి అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉందని ఈ వ్యవహారంపై పుదుచ్చేరి లెఫ్ట్ నెంట్ గవర్నర్‌కు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆధారాలతో ఫిర్యాదుచేయనున్నామన్నారు. ప్రధానంగా రాజికియ పలుకుబడితో అధికారులను ఆ దరిదాపులకు వెళ్ళకుండా అడ్డుకుంటున్నారన్న వదంతులు అధికంగా ఉన్నాయని ఈ విషయాన్ని ఫిర్యాదులో పేర్కొంటామని వారు తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే ప్రాణ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. వరదలు వచ్చినప్పుడు నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు ప్రాణనష్టానికి బాధ్యత వహించవలసి ఉంటుందని డిమాండ్ చేశారు.

## ఎస్.కె.బి.ఆర్. కళాశాల బి.సి సంఘం అధ్యక్షుడుగా "సిధ్ధు"



అమలాపురం : స్థానిక ఎస్.కె.బి.ఆర్ కళాశాల సైన్స్ అండ్ ఆర్ట్స్ విద్యార్థుల నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గుబ్బల సిధ్ధు, యిళ్ళ సాయి రాం, గౌరవ అధ్యక్షులుగా గుత్తుల నాగేంద్ర బాబు, ఉపాధ్యక్షులుగా ఆర్యప్రసన్న, కార్యవర్గ సభ్యులుగా వైదాడి మల్లికార్జునరావు, పితాని మణికంత, కట్టా మహేష్, వనచర్ల ఆజయ్, ఇళ్ల రాములును ఎన్నుకున్నరు. రాష్ట్ర బి.సి జె.ఇ.సి కన్వినర్ కుడుపూడి సూర్య నారాయణ, వై.సి.పి సీనియర్ నాయకులు కుడు పూడి చిట్ట బ్బాయి, దొమ్మేటి రాము, చెల్లిబోయిన శ్రీను, విద్యా ర్థి సంఘ నాయకులు విత్తనాల శ్రీను, వాసంశెట్టి సుబాష్ కమిటి సభ్యులను అభినందించారు.

# విపత్తులో విశిష్ట సేవలు అభినందనీయం

### జిల్లా అగ్నిమాపక అధికారి రత్నబాబు



కాకినాడ: విపత్తు సమయంలో తమ సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమని జిల్లా అగ్నిమాపక అధికారి సిహెచ్.రత్నబాబు కొనియాడారు. శుక్రవారం స్థానిక అగ్నిమాపక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిధిగా ఆయన విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవలశాఖ కాకినాడ ఆధ్వర్యంలో ఇటీవల సంభవించిన దేవి పట్నం మండలం మంటూరు బోటు ప్రమాదం,ఐపోలవరం మండలం పశువుల లంక గోదావరిలో జరిగిన బోటు ప్రమాదం,విలీన మండలం చింతూరు , కోనసీమ వరద ప్రభావిత ప్రాంతాలలో అందించిన సేవలు మరువలేనివన్నారు.విధినిర్వహణలో ఎంత క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనా ప్రజలకు తమ సహాయ సహకారాలుఉంటాయని రత్నబాబు తెలిపారు..విధినిర్వహణలో తమప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహాయకచర్యలలో బాధితులకు అండగా నిలిచి సేవలందించిన సిబ్బందిని దుశ్శాలువాలతో,పుష్పగుచ్చాలు , జ్ఞాపికలు అందచేసి ఘనంగా సత్కరిం,అభినందనలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

యానాం: వివిధ దేవాలయాలవద్ద భక్తులు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి త్యాగరాజు వీధిలోని కనకదుర్గమ్మ, సిరిడీసాయిబాబా, శివాలయం, విష్ణాలయంవీధిలోని వెంకటేశ్వరస్వామి, పిల్లారాయి వీధిలోని పిల్లారాయి దేవాలయం, యానాం ద్రాక్షారం రోడ్డుమార్గంలోని మహలక్ష్మమ్మ దేవాలయంలో భక్తులు బారులు తీరి పుజలు నిర్వహించారు. శ్రవణ శుక్రవారం పర్వదినం కావడంతో దేవాలయాలికి భక్తులు పోటెత్తారు. దేవస్థాన కమిటీ అద్యక్షులు కాపుగంటి ఉమాశంకర్, కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## నిక్ అధికారిపై చర్యలు చేపట్టాలి

యానాం: నియోజకవర్గంలో జరుగుతున్న రోజువారం సమాచారం ప్రజలకు అందకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నిక్ అధికారిపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని వివిధ పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్ చేశారు. సమాచార ప్రచార శాఖ ద్వారా పరిపాలనాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన నిక్ సెంటర్ యానాం చరిత్ర గురించి పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో సమాచారం ప్రజలకు అందచేశేవారన్నారు. ఇటివల స్కేనర్, ప్రింటర్ పాడైన తరువాత కొత్తవి ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా పనులు చేపట్టకుండా ఏడాది కాలంగా నిర్లక్ష్యం వహిస్తున్న నిక్ అధికారి శ్యామలరావుపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయలు వేతనం తీసుకుంటున్న ఈ అధికారి కంప్యూటర్ అన్‌చేసుకొని విడియోలు చూస్తు, పాటలు వింటూ పనిచేయకుండా ఉండటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఆ శాఖ కార్యక్రమాలు ప్రజలకు ఎంతవరకు దోహదపడుతున్నాయని ప్రశ్నించారు. ఫ్రాన్స్, దోహకటర్, దుబాయ్, పారిస్, పలు దేశాలలో ఉంటున్న యానాం తెలుగు ప్రజలకు ఇక్కడ సమాచారం తెలియకపోవడం ఆందోళన కలిగిస్తుందని వారం రోజులలోగా యానాం సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టాలని లేనియెడలా పరిపాలనాధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అరుదుగ పుష్పించే పుష్పాలు



పెద్దాపురం: ప్రకృతిలో ఆశ్చర్యకర సంఘటనలు అనేకమైనవి అవిష్కరించి ప్రజలను ఆనందపరస్తుంటాయి. వాటిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా జగ్గంపూడి మండలం రాజపూడి వాస్తవ్యలు వి. రామావతారం, నాగమణి దంపతుల నివాస గృహలో అపురూపమైన పుష్పాలు ఆవిష్కరించి అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఈ పుష్పాలు సంవత్సరంలో కొన్ని సందర్భాలలో మాత్రమే పుష్పిస్తాయి. కుటుంబ సభ్యులు కె.వి. రమణ (నాయుడు), శ్రీమతి సత్యవతి ఆ మొక్కలను అత్యంత శ్రద్ధతో పెంచుతున్నారు. మన జిల్లాలోనేకాక, రాష్ట్రస్థాయిలో కూడా ఇటువంటి అరుదైన పుష్పాలు వికసించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## సారా స్థావరాలపై దాడులు

పెద్దాపురం: పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోగల జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో గురువారం జరిపిన దాడులలో సారా తయారీకి వినియోగించే 1200 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగభూషణం తెలిపారు. ఈ దాడులలో ముగ్గుర్ని అరెస్టు చేసి వారి నుండి 50 లీటర్ల సారా, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్.ఐ. కృష్ణప్రసాద్, విజయకుమార్, సుభ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ శోభను సంతరించుకున్న పల్లెటూళ్ళు

రావులపాలెం: శ్రావణమాసంలో వచ్చే మొదటి శుక్రవారాన్ని స్త్రీలు అత్యంత పర్వదినంగా ఆచరిస్తూ భగవంతున్ని భక్తి శ్రద్దలతో పూజించి శ్రావణ లక్ష్మిని ఆహ్వానిస్తారు. వేకువఝామునే నదీతీరంలో పవిత్ర స్నానాలాచరించి కొత్త బట్టలతో, పిండి వంటలతో ఇంటిల్లిపాది అలంకరణతో, ఈ శుక్రవారాన్ని అత్యంత పవిత్రంగా భావించి స్త్రీలు శ్రావణ లక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఏ ఇంట్లో శ్రావణ లక్ష్మిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారో ఆయిల్లు సుఖ సంతోషాలతో తులతూగుతుందని వేద పండితులు తెలుపుతున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భముగా మండలంలో అన్ని ఆలయాలు కిక్కిరిసాయి.

## శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



విశాఖపట్నం: శ్రావణ శుక్రవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌కు క్షీమ్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారు స్వర్ణ ఆభరణముల అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రావణ శుక్రవారం అగుటచే అమ్మవారికి విశేషపూజ నిర్వహించారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు వారి పేరున పూజ నిర్వహించి కుంకుమ, ప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులలో డ్రా ద్వారా ఎంపికైన ఒక్కరికి ఉపకలెక్టర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి చేతులమీదుగా శ్రీ లక్ష్మీదేవి వెండి ప్రతిమ బహుకరించడం జరిగింది.

# రాజ్యాధికారానికై బీసీలు ఉద్యమించాలి




విశాఖపట్నం: బీసీలు రాజ్యాధికారానికై ఉద్యమించాల్సిన అవసరం ఉందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ అన్నారు. బిసీ సంఘం లీగల్‌సెల్ ఎబివిపీ సంయుక్తంగా వీజేఎఫ్‌లో సమావేశం నిర్వహించారని ఎబివిపి సంఘం రాష్ట్ర లీగల్‌సెల్ అధ్యక్షులు కదిరిరాము అన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ రానున్న 2019 ఎన్నికల్లో బీసీలకు 100 అసెంబ్లీ, 15 పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలు గడిచినా చట్టసభల్లో కాలుమోపకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కదిరి రాము మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే అడుగుజాడల్లో నడుస్తూ బీసీలంతా ఐకమత్యంతో రాజ్యాధికారానికై శ్రమించాలన్నారు.


ఈ కార్యక్రమంలో ఎసిబిసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎడి కామాచార్యులు, రాష్ట్ర అధ్యక్షుడు వి. బాలాజీ ప్రసాద్, కొట్యాడ జగన్నాధం, ఉత్తరాంధ్రా అధ్యక్షుడు ఎం.జగదీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టంపై కాబినెట్ సమావేశం

యానాం: ఈ నెల 15 నుండి 24 వరకు యానాంలో సంభవించిన వరద నష్టంపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణసామి అధ్యక్షతన సిఎం కార్యాలయంలో కాబినెట్ సమావేశం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం సిఎం కార్యాలయంలో యానాంలో వరద బాధితులకు తక్షణ సహాయం ఇవ్వాలని మంత్రి మల్లాడి క్రిష్ణారావు మంత్రులు కోరారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలు నేపధ్యంలో ఉపాధి కోల్పోయిన 16300 కుటుంబాలకు వరద పరిహారంగా 4000 ఇవ్వాలని మల్లాడి కోరారు. దీనికి కాబినెట్ ఆమోదం తెలిపింది. ముంపుకు గురైన గుడిసెలు, పంట నష్టపోయిన రైతులు, దెబ్బతిన్న పడవలు, తదితరలను పరిశీలించి పరిహారం ఇవ్వాలని మంత్రి మల్లాడి కోరారు. ముఖ్యమంత్రి వి. నారాయణసామి, ప్రధాన మంత్రి నరేంద్రమోడి, హెూంశాఖ మంత్రి రాజనాధ్ సింగ్‌కు యానాం ప్రాంత ం నష్టాల గురించి మంత్రి మల్లాడి లేఖ వ్రాసారు. ఒక టీమ్‌ను పంపించి నష్టాలపై దర్యాప్తుచేసి తగిన సహకారం ఇవ్వాలని కోరారు. యానాం నియోజకవర్గంలో వరదకు సంబంధించి జరిగిన నష్టం కోసం వివరించడానికి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి లేఖలో ప్రధాని నరేంద్ర మోడీని కోరారు.

# పోలీస్ ఉద్యోగాలపై అవగాహనా సదస్సు

### కరపత్రాన్ని విడుదల చేసిన ఎస్సై సి.హెచ్. విద్యాసాగర్



రావులపాలెం : నిరుద్యోగులు అవగాహన సదస్సుల ద్వారా ఉత్తేజులై పరీక్షలు వ్రాయడానికి ఎంతగానో దోహదపడుతుందని ఎస్సై సి.హెచ్. విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పూలే అంబేథ్కర్ ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో యూనిఫార్మ్ ఉద్యోగాల ఆర్.పి.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్., ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలపై మోడల్ స్క్రీనింగ్ టెస్ట్ అవగాహన సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అంబేథ్కర్ ఆశయసాధన సమితి నిరుద్యోగులను దృష్టించి ఇటువంటి మోడల్ టెస్టులను నిర్వహించడం ద్వారా అనేక మందిని ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దుతున్న విధానం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు రానున్న రోజులలో మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ ఈ అవగాహన సదస్సు పూలే అంబేథ్కర్ ఆశయసాధన సమితి ప్రధాన కార్యదర్శి పి.అమృతరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కళ్యాణ మండపము నందు నిర్వహించే మోడల్ స్క్రీనింగ్ టెస్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వివరించారు. మోడల్ స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన 50 మంది విధ్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ జరుగుతుందని వారిలో నుండి 25 మందిని ఎంపిక చేసి ఉచిత కోచింగ్ నిర్వహించబడునని తెలిపారు. ఈ అవగాహనా సదస్సును అడిషనల్ ఎస్పీ మోకా సత్తిబాబు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎమ్.వి చైతన్య, ఎస్. దుర్గా ప్రసాద్, ఎస్. జ్యోతి బసు, పి.వి. గిరి, వై.వి.ఎస్. బాలాజి, కె. శ్రీనివాస రావు, కటారి రమణ, టి. విజయ కృష్ణ, ఆర్. శ్రీనివాస రావు, ఎమ్.వి.వి. సత్యనారాయణ, పి. శ్రీనివాస రావు, జి. పుత్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సరుగుడు సమీపంలో బాక్సైట్‌తో అన్‌రాక్ తెరిపించాలి

### - వైయస్ఆర్‌సీపీ నాయకులు



మాకవరపాలెం ; మాకవరపాలెం మండలం రాచపల్లి సమీపంలో నిర్మితమైన అన్‌రాక్ అల్యూమినియం కర్మాగారాన్ని తక్షణమే తెరిపించి, భూనిర్వాసితులు, స్థానిక యువతకు న్యాయం చేయాలని వైయస్ఆర్‌సీపీ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్‌గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రాపాత్రుడు నివాసంలో సమావేశమైన ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా యర్రాపాత్రుడు మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతుందనే ఉద్ధేశ్యంతోనే ఈ ప్రాంతీయులు భూములు ఇచ్చారని, తమ పిల్లలకు ఉపాధి లభిస్తుందని ఇన్నేళ్లుగా ఎదురు చూస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొన్నేళ్లుగా మూతపడిన ఈ పరిశ్రమను తక్షణమే తెరిపించాలని డిమాండ్ చేశారు. గిరిజరుల మనోభావాలను దెబ్బతీసే విశాఖ మన్యంలో బాక్సైట్ తవ్వకాలకు వైయస్ఆర్‌సీపీ వ్యతిరేఖమని నేరుగా పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారని నర్సీపట్నం నియోజకవర్గం సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్‌గణేష్ వివరించారు. అయితే లేటరైట్ ముసుగులో నాతవరం మండలం సరుగుడు సమీపంలోని జరుగుతున్న బాక్సైట్ తవ్వకాలను అరికట్టి, దానిని అన్‌రాక్ కర్మాగారానికి తరలించి, పరిశ్రమను పునరుద్ధరించాలన్నారు. సరుగుడులో లేటరైట్ లేదని ఉన్నదంతా బాక్సైటేనని నేరుగా ఉన్నతాధికారులు చెబుతున్నా, వేరే ప్రాంతానికి తరలిస్తూ టిడిపి నాయకులు జేబులు నింపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పోతల ప్రసాద్, రుత్తల సత్యన్నారాయణ, చిటికెల రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటగాళ్ళు రివ్యూ

చిత్రభాను





కథల ఎంపికలో నారా రోహిత్ ప్రత్యేకతని ప్రదర్శిస్తుంటారు. జగపతిబాబు కూడా ఈ మధ్య బలమైన పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి సినిమా చేస్తున్నారంటే తప్పకుండా అందులో ఓ కొత్తకథ ఉందనే ఊహిస్తారు ప్రేక్షకులు. 'పెదబాబు', 'ఆంధ్రుడు' చిత్రాలతో ఆకట్టుకొన్న పరుచూరి మురళి దర్శకత్వంలో ఆ సినిమా అంటే వాణిజ్యాంశాలు కూడా ఊహిస్తారు ప్రేక్షకులు. మరి ఆసక్తి రేకెత్తించే ఈ కలయికలో వచ్చిన 'ఆటగాళ్లు' సినిమా ఎలా ఉంది? ఆట ఎవరి కోసం ఎవరు ఆడారు?

కథేంటంటే: ప్రముఖ దర్శకుడు సిద్ధార్థ్ (నారా రోహిత్) తన ప్రేయసి అంజలి (దర్శన బానిక్)ని పెళ్లి చేసుకుంటాడు. వాళ్ల వైవాహిక జీవితం సవ్యంగా సాగుతున్న దశలోనే అంజలి హత్యకి గురవుతుంది. ఆ నేరంపై సిద్ధార్థ్ అరెస్ట్ అవుతాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన వీరేంద్ర (జగపతిబాబు) కేసు కోసం రంగంలోకి దిగుతాడు. జడ్జి అనుమతితో సిద్ధార్థ్‌ని కస్టడీలో ప్రశ్నించడం మొదలుపెడతాడు. ఆ క్రమంలో సిద్ధార్థ్ తన గురించి వీరేంద్రకి ఏం చెప్పాడు? నిజంగా సిద్ధార్థే తన భార్యని అంతం చేశాడా? ఈ కేసు ఎన్ని మలుపులు తిరిగింది? సిద్ధార్థ్‌కీ, వీరేంద్రకీ మధ్య సాగిన ఆటలో గెలుపెవరిదనే విషయాలు తెరపైనే చూడాలి.

ఎలా ఉందంటే: ఇద్దరు తెలివైన వ్యక్తుల మధ్య మైండ్ గేమ్‌గా సాగే చిత్రమిది. కథ ఎత్తుగడ ఆసక్తికరంగా అనిపిస్తుంది. భార్యని హత్య చేసిన కేసులో ప్రముఖ దర్శకుడైన సిద్ధార్థ్ అరెస్ట్ అవుతాడు. ఆ సన్నివేశాలే ప్రేక్షకుడిలో ఆసక్తిని రేకెత్తిస్తాయి. కథలో తొందరగా లీనమయ్యేలా చేస్తాయి. విచారణ కోసం కస్టడీలోకి వెళ్లిన లాయర్ వీరేంద్రకి తన కథని చెప్పడం మొదలుపెడతాడు సిద్ధార్థ్. దాంతో ఫ్లాష్ బ్యాక్ మొదలవుతుంది. ఆరంభం మామూలుగా అనిపించినా, ఆ తర్వాత కథ లోతుల్లోకి వెళ్లేకొద్దీ ఆసక్తిని రేకెత్తిస్తుంది. అయితే, మధ్యలో నారా రోహిత్, బ్రహ్మానందంల మధ్య సాగే కామెడీ ట్రాక్ అంతగా నవ్వులు పంచలేదు.

మైండ్ గేమ్ అంతా ద్వితీయార్థంలోనే మొదలవుతుంది. ఈ తరహా సినిమాలకి కథ, కథనాలు ఎంత ముఖ్యమో.. వాటిని అంతే పకడ్బంధీగా... ఆద్యంతం పట్టు సడలకుండా తెరపైకి తీసుకురావడం అంతే ముఖ్యం. క్రైమ్ డ్రామా కథలు తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని పెంచాలి. జగపతిబాబు, నారా రోహిత్ మధ్య సన్నివేశాల వరకు దర్శకుడు బాగా కసరత్తు చేశారు. కానీ, మొత్తంగా అదే తరహా ఫీల్ పండించడంలో తడబాటు పడ్డారు. అక్కడక్కడ సన్నివేశాలు లాజిక్‌కి దూరంగా సాగుతున్నట్టు అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో మలుపులు ఆకట్టుకుంటాయి. ప్రథమార్థంతో పోలిస్తే ద్వితీయార్థం ప్రేక్షకుడికి మంచి వినోదాన్ని పంచుతుంది.

ఎవరెలా చేశారంటే: పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జగపతిబాబు లుక్, ఆయన హావభావాలు చిత్రానికి ప్రధాన బలం. నారా రోహిత్ కూడా సిద్ధార్థ్ పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. ఆయన పాత్ర ప్రేక్షకులకి థ్రిల్‌ని పంచుతుంది. గాఢతతో కూడిన నటనని ప్రదర్శించే ప్రయత్నం చేశారు రోహిత్. దర్శనబానిక్ అందంతో ఆకట్టుకుంటుంది. బ్రహ్మానందం ద్వితీయార్థంలో కూడా నవ్వించే ప్రయత్నం చేశారు కానీ, ఆ సన్నివేశాలు అంతగా పండలేదు.

వాణిజ్య చిత్రాల్ని, కుటుంబ కథల్ని తెరకెక్కించి మెప్పించిన పరుచూరి మురళి, ఈసారి ఓ క్రైమ్ డ్రామాని ఎంచుకున్నారు. ఆయన కథ సిద్ధం చేసుకొన్న విధానం, పాత్రల్ని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకుంటుంది. ఈ తరహా చిత్రాలకి గ్రిప్పింగ్‌గా సాగే కథనం చాలా ముఖ్యం. ఆ విషయంలోనే పరుచూరి మురళి తడబడ్డారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. సాయికార్తీక్ నేపథ్య సంగీతం, విజయ్ సి.కుమార్ కెమెరా పనితనం కథకి బలాన్నిచ్చాయి. సాంకేతికంగా సినిమా బాగుంది.

# గీత గోవిందం ఏమాత్రం రాజీపడటం లేదు!



యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన గీత గోవిందం సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా రూ.75 కోట్ల (గ్రాస్) క్లబ్‌లో అడుగుపెట్టిందని చిత్ర బృందం పేర్కొంది. అంతేకాదు సినిమా విదేశాల్లోనూ అద్భుతంగా రాణిస్తోందని సినీ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ తెలిపారు. సినిమా విడుదలై వారం గడుస్తున్నప్పటికీ వసూళ్ల విషయంలో ఏమాత్రం రాజీపడటం లేదని అన్నారు. ఈ చిత్రం సోమవారం (ఆగస్టు 20) 49,721 డాలర్లు, మంగళవారం 119,247 డాలర్లు రాబట్టిందని తరణ్ తెలిపారు. సోమవారం వసూళ్ల కంటే మంగళవారం వసూళ్లు 140 శాతం ఎక్కువ కావడం విశేషమని పేర్కొన్నారు. అమెరికాలో సినిమా మంగళవారానికి మొత్తం 1,715,139 డాలర్లు (రూ.11.98 కోట్లు) రాబట్టినట్లు ట్వీట్ చేశారు. గీత గోవిందం సినిమాకు పరుశురాం దర్శకత్వం వహించారు. రష్మిక కథానాయిక. జీఏ2 పిక్చర్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించారు. అల్లు అరవింద్ సినిమాను సమర్పించారు. గోపీ సుందర్ బాణీలు అందించారు. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అంతేకాదు సినిమా చక్కగా ఉందని ప్రముఖులు సైతం మెచ్చుకున్నారు.



# నీవెవరో రివ్యూ



ఆది పినిశెట్టికి తెలుగు, తమిళ భాషల్లో కథానాయకుడిగా మంచి గుర్తింపు ఉంది. అయితే కొంతకాలంగా ఆయన ప్రతినాయకుడిగా, సినిమాల్లో కీలకమైన పాత్రల్లోనూ కనిపిస్తూ వస్తున్నారు. 'నిన్ను కోరి'లో అరుణ్‌గా, 'రంగస్థలం'లో కుమార్‌బాబుగా ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఇటీవల మళ్లీ కథానాయకుడిగా 'నీవెవరో' చిత్రం చేశారు. మరి సినిమాల్లో కీలక పాత్రలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరించిన ఆయన కథానాయకుడిగా ఆకట్టుకున్నారో లేదో తెలుసుకుందాం.

కథేంటంటే: ఒక ప్రమాదంలో తన పదిహేనేళ్ల వయసులోనే కంటి చూపును కోల్పోతాడు కల్యాణ్ (ఆది పినిశెట్టి). కళ్లు లేకపోవడం తన ఎదుగుదలకి అడ్డంకి కాదని నిరూపిస్తూ పెద్దయ్యాక చెఫ్‌గా మారి, సొంతంగా ఓ పెద్ద రెస్టారెంట్ నడుపుతుంటాడు. చిన్నప్పట్నుంచీ స్నేహితులైన అను (రితికాసింగ్), కల్యాణ్‌లకి పెళ్లి చేయాలనుకుంటారు కుటుంబ సభ్యులు. ఇంతలో కల్యాణ్‌కి వెన్నెల (తాప్సి) పరిచయమవుతుంది. వెన్నెల మంచి మనసుని అర్థం చేసుకుని ఆమెతో ప్రేమలో పడతాడు కల్యాణ్. తన మనసులో ఉన్న ప్రేమని బయటపెట్టగానే... వెన్నెల తనకున్న కష్టాల గురించి కల్యాణ్‌కి వివరిస్తుంది. రూ20 లక్షలు సాయం చేసి, ఎలాగైనా కష్టం నుంచి గట్టెక్కిస్తానని వెన్నెలకి మాటిస్తాడు కల్యాణ్. ఇంతలో కల్యాణ్ రోడ్డు ప్రమాదానికి గురవుతాడు. ఆ ప్రమాదం తర్వాత జరిగిన ఆపరేషన్‌తో కల్యాణ్ కంటి చూపు వస్తుంది. అయితే స్పృహలోకి వచ్చేసరికి వెన్నెల కనిపించకుండా పోతుంది. మరి ఆమె ఆచూకీని కల్యాణ్ ఎలా తెలుసుకున్నాడు? ఈ క్రమంలో కల్యాణ్‌కి ఎలాంటి విషయాలు తెలిశాయనేదే మిగతా సినిమా.

ఎలా ఉందంటే: తమిళంలో విజయవంతమైన 'అదే కంగల్'%--%కి రీమేక్‌గా తెరకెక్కిన చిత్రమిది. క్రైమ్ థ్రిల్లర్‌గా, ఓ కేసు పరిశోధన నేపథ్యంలో సాగుతుంది. ఈ తరహా కథలు తెలుగు ప్రేక్షకుల ముందుకు అరుదుగా వస్తుంటాయి. అదే ఈ సినిమాని రీమేక్ చేయడానికి కారణం అని చెప్పొచ్చు. అయితే ఇలాంటి పరిశోధనాత్మక కథలకి వేగం చాలా ముఖ్యం. తర్వాత ఏం జరుగుతుందనే ఓ ఆసక్తి ప్రేక్షకుడిని వెంటాడుతూ ఉండాలి. అప్పుడే థ్రిల్‌ని పంచుతాయి. ఆ విషయంలో ఈ సినిమా వెనకబడింది. కల్యాణ్‌కి కంటి చూపు వచ్చేవరకు కూడా కథ నత్తనడకన సాగుతుంటుంది. అంధుడిగా ఆది నటన, ఆయన చేసే పోరాట ఘట్టాలు మాత్రమే తొలి సగభాగంలో ఆకట్టుకుంటాయి. నిజానికి తొలి సగభాగంలో మంచి ఫీల్, డ్రామా పండాల్సి ఉండగా అది ఎక్కడా కనిపించలేదు. చాలా సన్నివేశాలు సహజత్వాన్ని కోల్పోయి, కృతకంగా సాగుతున్నట్టు అనిపిస్తాయి. ద్వితీయార్థంలోనే అసలు కథంతా. వెన్నెల ఆచూకీ తెలుసుకునే క్రమంలో పలు ఆసక్తికరమైన విషయాలు బయట పడుతుంటాయి. అయితే ప్రథమార్థంలో ఆరంభ సన్నివేశాలు ఎలా సహనాన్ని పరీక్షిస్తాయో, ద్వితీయార్థం ఆరంభం కూడా అదే రకంగా నత్తనడకన సాగడం ఇబ్బందిగా అనిపిస్తుంది. సప్తగిరి పాత్ర ప్రవేశం తర్వాతే సన్నివేశాలు పరుగు అందుకుంటాయి. పతాక సన్నివేశాలు ఆకట్టుకున్నప్పటికీ... అసలు విలన్ ఎవరనే విషయం ప్రేక్షకుడి ఊహలకు అందకుండా కథనాన్ని నడిపించడంలో దర్శకుడు విఫలమయ్యాడు. కానిస్టేబుల్ చొక్కారావుగా వెన్నెలకిషోర్, సెల్‌ఫోన్ ట్రాకర్ జగదీష్‌గా సప్తగిరి ద్వితీయార్థంలో అక్కడక్కడా నవ్విస్తారు.



ఎవరెలా చేశారంటే: ఆది పినిశెట్టి అంధుడిగా చక్కటి అభినయం ప్రదర్శించారు. ద్వితీయార్థంలో మాత్రం ఆయన పాత్ర సాదాసీదాగానే అనిపిస్తుంది. తాప్సి ఈ సినిమాకి కీలకం. ఎంత అందంగా కనిపించిందో, అదే స్థాయిలో అభినయం ప్రదర్శించారు. రితికాసింగ్ అందంగా కనిపిస్తూ పాత్ర పరిధి మేరకు నటించారు. తులసి, శివాజీరాజా కథానాయకుడి తల్లిదండ్రులుగా కనిపిస్తారు. వెన్నెల కిషోర్.. ట్రంప్, కిమ్, ఇవాంకా అంటూ చేసే హంగామా వినోదాన్ని పంచుతుంది. సాంకేతికంగా సినిమా బాగుంది. సాయిశ్రీరామ్ కెమెరా పనితనం, అచ్చు, ప్రసన్ సంగీతం సినిమాకి బలాన్నిచ్చాయి. ఈ సినిమా వెనక రచయిత కోన వెంకట్ ఉన్నా స్క్రీన్‌ప్లే పరంగా పెద్దగా కసరత్తులు చేయలేదు. చాలా సన్నివేశాలు ప్రేక్షకుడి ఊహకు తగ్గట్టుగానే సాగుతుంటాయి. ఒక రీమేక్ సినిమా తీసినప్పుడు మాతృకలోని లోటుపాట్లని కూడా సరిచేసే వెసులుబాటు ఉంటుంది. కానీ దర్శకుడు హరినాథ్ పనితీరు ఎక్కడా ప్రభావం చూపించలేదు. చాలా సన్నివేశాలు పేలవంగా సాగుతున్నట్టు అనిపిస్తాయి. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగానే ఉన్నాయి.

### అధికారంలోకి వస్తే

# ఏపీకి ప్రత్యేకహోదా

### కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



బెర్లిన్: వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కల్పిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అన్నారు. జర్మనీలో పర్యటిస్తున్న రాహుల్‌గాంధీ.. బెర్లిన్‌లోని ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా విషయంపై అడిగిన ప్రశ్నకు రాహుల్ ఈ విధంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ అభిప్రాయం ఏంటీ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. ఆంధ్రాకు ప్రత్యేకహోదా కల్పిస్తామని భారత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ హామీని సులువుగా తీసుకోలేం. 2019లో మేం అధికారంలోకి వస్తే తప్పకుండా ప్రత్యేకహోదా ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హామీ ఇస్తున్నా అని రాహుల్‌గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై రాహుల్ విమర్శలు చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలను, భాజపాయేతర రాష్ట్రాలను ప్రధాని మోదీ ప్రభుత్వం వేరుగా చూస్తోందన్నారు. భాజపా పాలిత రాష్ట్రాలకు మద్దతిస్తూ.. ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టేస్తోందని ఆరోపించారు. ప్రత్యేక హోదాపై చర్చ సమయంలో మోదీని కౌగలించుకోవడం గురించి కూడా రాహుల్ ప్రస్తావించారు. నిజం కంటే అబద్ధం వేగంగా వెళ్లలేదు. ఉదాహరణకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తరచూ నాపై, ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూనే ఉంటారు.

# విదేశీ భావజాలం నుంచి బయటపడాలి



విశాఖ సిటీః మాతృభాషలను మరిచి విదేశీ భావ జాలంలో చిక్కుకుని దేశ ఉనికిని సహితం మరచిపోయే స్థాయికి భారతీయలు దిగజారకూడదని స్వదేశీ ఆలోచనా విధానంలో ముందుకు సాగాలని భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు రచించిన కొలోటయల్ సిండ్రోమ్ పుస్తకావిష్కరణ సభకు శుక్రవారం ఉపరాష్ట్రపతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్వదేశీ అంటే మనలను మనం గౌరవించుకోవడం అను స్వావ లంబన అంటే మన కాళ్లపై మనం నిలబడడం అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారతీయ భాషలలో విద్యా విధానం అమలు జరగక పోవడం పెద్ద పొరపాటు అని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశీ భాషా వ్యామోహంలో పడి మాతృభాషను మరువ కూడదని ఆయన హెచ్చరించారు. విదేశీ సంస్కృతి, భాష గొప్పదనుకునే ఆత్మన్యూనతా భావాన్ని విడిచిపెట్టాలన్నారు. దేశ సంస్కృతిపై మనకు తెలియకుండానే దాడులు జరుగుతున్నాయని, మనం జాగ్రత్త పడకపోతే భారతీయులం అనే ఉనికిని కూడా కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. భారతీయ సంస్కృతి గ్రామాలలో ఉందని, యువతరం ఉపాధి కోసం పుట్టిన ఊరు వదలి వెళ్ళకుండా వ్యవసాయం లాభసాటిగా చేపట్టి కన్నభూమి రుణం తీర్చుకుంటూ సంస్కృతిని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఆహార పంటల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం అంటే దేశ ప్రజలలో పోషకాహారాల లోపాలని అధిగమించడం అని పేర్కొన్నారు. విశ్వ విద్యాలయాలు, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించాలనే విద్యా విధానాన్ని అమలు చేయాలని, మార్కుల కోసం కాక యువత సమగ్ర వికాసానికి ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. తాను రాజ్యసభ చైర్మన్‌గా పాత పడికట్టు పదాలకు స్వస్తి పలుకుతానని సభ్యులందరూ మాతృభాషలో ప్రసంగించే అవకాశం కల్పించానని ఎం. వెంకయ్య నాయుడు తెలిపారు. భారతీయ ఆలోచనలు తల్లిపాలవంటివని, విదేశీ ఆలోచనలు పోత పాల వంటివని ప్రతీ ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పితృవాత్సల్యంతో తనకు అంకితం ఇచ్చిన కొలోనియల్ సిండ్రోమ్ పుస్తకం ఎంతగానో ప్రభావితం చేసేదిగా ఉందన్నారు.



గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశం నిలవాలంటే విజ్ఞానం, నూతన ఆవిష్కరణలు అవసరం అన్నారు. భారతదేశ విలువైన సంపద యవతరం అని వారి మేధస్సును సరిఅయిన దిశానిర్దేశం చేయగలిగితే స్వావలంబన సాధించగమన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ విదేశీయుల పాలన నుంచి విముక్తి అయి దశాబ్దాలు గడుస్తున్నా దేశ విద్యా విధానంలో సంస్కృతి, తత్వజ్ఞానం, మనో వైజ్ఞానిక శాస్త్రాలలో పాశ్చాత్య ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందన్నారు. విదేశీ సంస్కృతుల కారణంగా భారతదేశ ఉన్నతమైన మేధో పరిజ్ఞానం మరుగున ఆలోచనలతో కలోనియల్ సిండ్రోమ్ పుస్తకాన్ని రాసినట్లు చెప్పారు. ఎల్లప్పుడూ స్వదేశీ భావనతో వ్యవహరించే ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుకు పుస్తకాన్ని అంకితం ఇవ్వడం ఆనందం కలిగించిందన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె. హరిబాబు, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. గంగాధర రావు, ప్రొ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పలువురు నగర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సభ్యులు ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడుకు రాఖీ కట్టారు.



### ఎన్టీపిసి సహకారముతో

# ఉచిత విద్యుత్ వాహన ఛార్జింగ్ కేంద్రం

### ప్రారంభించిన జివిఎమ్‌సి కమీషనర్



పరవాడ: మండలంలోని సింహాద్రి ఎన్టీపీసీ వారి సౌజన్యంతో ఎన్టీపీసీ ఆడ్మిన్ ఆఫీస్ వద్ద ఉచిత విద్యుత్ వాహన చార్జింగ్ కేంద్రమును శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జి.వి.ఎమ్.సి మున్సిల్ కమిషనర్ హరి నారయణ, సింహాద్రి ఎన్టీపీసి జి.జి.ఎమ్.ఎ.అర్ . మైత్రి , పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు యువతకు విస్తృతంగా ఉపాధి కల్పించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు .ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో వాతావరణ కాలుష్యంలో వచ్చిన మార్పులను సైతం అంచనా వేయవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎమ్ఒ అండ్ అమ్ఎ.సి. సాహు, జి.ఎమ్.టియస్ . సరోజా చల్లూరి, హెచ్.అర్.ఎజిఎమ్ శివ ప్రసాద్, పి .ఆర్వో.టి. మల్లయ్య ,ఎన్టీపీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవులు ఆశించని నేత సురేంద్ర

అనకాపల్లిః ఆయనకు పదవులు అక్కర్లేదు ... పార్టీయే ముఖ్యం ...అధికారం ఉన్నా లేకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం టిడిపి పార్టీ జెండా మోస్తూ అనకాపల్లి నియోజక వర్గంలో పార్టీ గెలుపులో తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు. 2014 ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఆశించిన సురేంద్రకు పార్టీ అధిష్టానం సీటు కేటాయించక పోయినా పార్టీ గెలుపుకు త్రికరణ శుద్ధిగా పనిచేసారు. కోర్‌కమిటీ సభ్యునిగా వ్యవహరించి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు అభిమానపాత్రుడయ్యారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా జిల్లా టిడిపి అర్బన్ ఉపాధ్యక్షునిగా పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను జనంలోకి తీసుకు పోయేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. నిండుకుండలా నిరంతరం పార్టీ శ్రేయస్సు పరమావధిగా వ్యవహరిస్తున్న సురేంద్ర నియోజకవర్గంలో కింగ్‌మేకర్ గా మారారు. గవరపాలెం ప్రాంతానికి చెందిన సురేంద్ర , శాసనసభ్యులు పీలాకు అత్యంత ఆప్తుడు. ఆయన పాల్గొనే ప్రతి కార్యక్రమంలో ముందుంటారు అందుకే ఆయనకు అభిమానపాత్రుడయ్యాడు. పార్టీ విషయం పక్కన పెడితే క్రీడ, సేవ , సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనటం చిన్నప్పటి నుండి అలవాటుగా మారింది. నిత్యం జనంతో మమేకమవుతూ జనం మనిషిగా మారారు. పదవుల కోసం పనిచేసే వారు కొందరైతే ఆ పదవులు వరించేది కొందరినే. ఏదో ఇస్తారని , ఏదో చేస్తారని చూడకుండా తన పని తాను చేసుకుపోతూ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు , రాష్ట్ర మంత్రి నారాలోకేష్ దృష్టిని ఆకర్షించారు. జిల్లాకు చెందిన మంత్రులు గంటా శ్రీనువాసరావు , చింతకాయల అయ్యన్నపాత్రులు , జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్పకు ఆప్తుడయ్యారు. ప్రభుత్వాన్ని సొంత ప్రయోజనాలకు వాడుకోని ఏకైక వ్యక్తి బహుశా జిల్లాలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క సురేంద్ర అనక తప్పదు. శనివారం పుట్టినరోజు జరుపుకుంటున్న సురేంద్రను ఆశీర్వదించటానికి అనేక మందినేతలు తరలిరావడం దీనికి నిదర్శనం. అనేక సేవా కార్యక్రమాలను కూడా ఇప్పటికే ఆయన అభిమానులు ఏర్పాటు చేసారు. బట్టలు ,బియ్యం , పండ్లు ,భోజనం వంటివి నియోజక వర్గంలో పంపిణీ చేసేందుకు ఆయన అభిమానాలు ఏర్పాటు చేసారు. శనివారం ఉదయం నుండి రాత్రి రావుగోపాలరావు కళాక్షేత్రంలో జరిగే వేడుకల వరకు అంతా సిద్ధమైంది. పలువురు శాసనసభ్యులు , మంత్రులు కూడా వస్తున్నారు. టిడిపి పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొను చున్నారు.




ఏదేమైనా నిరంతరం పార్టీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ అభిమానపాత్రునిగా మారిన సురేంద్ర మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## నాగాయలంక వద్ద క్షిపణి పరీక్ష కేంద్రం ఏర్పాటు షురూ!

దిల్లీ: కృష్ణాజిల్లా నాగాయలంక సమీపంలోని గుల్లలమోద వద్ద రక్షణ శాఖ ఏర్పాటు చేయదలచిన క్షిపణి పరీక్ష కేంద్రానికి అడ్డంకులు తొలగాయి. మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపైనా కేంద్ర పర్యావరణ శాఖ ఆమోద ముద్ర వేసింది. ఇవాళ దిల్లీలో జరిగిన పర్యావరణ క్లియరెన్స్ కమిటీలో ఈ కేంద్రం నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులను మంజూరు చేశారు. దీనికోసం సీఆర్ జెడ్ నిబంధనల్ని సడలిస్తూ తీసుకున్న నిర్ణయాలపై కూడా పర్యావరణశాఖ ఆమోద ముద్ర వేసింది. ఇక మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ పనులు ప్రారంభించుకోవచ్చని రక్షణ శాఖకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ అనుమతులకు సంబంధించి వారంలో లిఖితపూర్వక ఆదేశాలను కేంద్ర పర్యావరణశాఖ విడుదల చేయనుంది. కృష్ణా జిల్లా గుల్లలమోద వద్ద క్షిపణి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని డీఆర్డీఓ నిర్ణయించింది.

# ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై చంద్రబాబు సమీక్ష



అమరావతి: రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ఆయన.. రాష్ట్రం క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారాలని అన్నారు. ప్రయాణికుడికి సౌలభ్యం కలిగేలా ఉండాలని సూచించారు. వినియోగదారుడికి ఆర్థిక భారం తగ్గడంతో పాటు కాలుష్యం నివారించగలగాలన్నారు. వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయాలని, ఎక్కడ అనుకూలంగా ఉంటుందో అక్కడ ఆ వాహనాలను వెంటనే ప్రవేశపెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన రాష్ట్రంలో చేపట్టడానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు కావాల్సిన మౌలిక సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు.

## రూ.50 లక్షల విలువైన గుట్కా పట్టివేత

బాలాపూర్: రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఉస్మాన్ నగర్ కేంద్రంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిషేధిత గుట్కా తయారు చేస్తోన్న కేంద్రంపై బాలాపూర్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సుమారు రూ.50 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా తయారీకి ఉపయోగించే మెషిన్‌తో పాటు సామగ్రి సీజ్ చేశారు. పోలీసుల రాక గమనించి నిందితుడు తౌఫీక్ పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ మోహన్ రెడ్డి తెలిపారు.












Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com